RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 467 ఆదివారం 15 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

# అట్టహాసంగా 'గద్దర్ అవార్డుల వేడుక

## హాజరైన బాలయ్య, బన్నీ పలువురు సినీ తారలు

## ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్



తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం (మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఘనంగా కొనసాగింది. డిప్యూటీ సీఎం మల్లు భటివిక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్ రాజుతోపాటు పలువురు జ్యోతి ప్రజ్వలన చేసిన అవార్డుల వేడుకను ప్రారంభించారు. డిప్యూటీ సీఎం భట్టి వికమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆయా కేటగిరీల్లో గెలుపొందిన విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. విజేతలకు మెమొంటోతోపాటు రూ.5 లక్షలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.



## నిర్ణయాలు కఠినమైనా... అభిమానిస్తాం

### సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తాం

### గద్దరన్న స్ఫూర్తితో ప్రభుత్వ పాలన

### రాష్ట్రాభివృద్ధిలో సినీ పరిశ్రమ భాగస్వామ్యం కావాలి

### అభివృద్ధికి వైపు నడిపించడంలో కళా చైతన్యం తోడుగా నిలవాలి..

### గద్దరన్న అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్:

హైదరాబాద్ నగరాన్ని హాలీవుడ్, బాలీవుడ్ సినిమా పరిశ్రమకు అడ్డాగా మార్చడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని రకాల సహకారాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ రాణించడానికి నిర్దేశిత లక్ష్యాలతో ఒక చాప్టర్ ఉండాలని, అందుకు సినీ ప్రముఖులు అవసరమైన ప్రణాళికను తయారు చేయాలని కోరారు. హైదరాబాద్ హైటెక్స్‌లో కన్నుల పండుగగా సాగిన ప్రతిష్టాత్మక "తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2024" ప్రదానోత్సవంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు గార్లతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "స్వాతంత్రం సిద్ధించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి దేశం ఆర్థికంగా బలోపేతం కావాలంటే సినిమా రంగం కూడా ఒక పరిశ్రమగా రాణించాలి. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం


మిగతా 2లో

## నకిలీ టీచర్లు

**34 మంది పోస్టింగ్‌లు నిలిపివేత**

**'నకిలీ' ఉపాధ్యాయులపై ఇంటెలిజెన్స్ నిఘా**

**నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగంలో చేరిక**



హైదరాబాద్‌లోని ఓ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు రిజర్వేషన్ పొందేందుకు నకిలీ కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి ఉద్యోగంలో చేరినట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించారు.దీంతో ఆమెను విధులకు హాజరు కావొద్దని విద్యాశాఖ ఆదేశించింది. అక్రమాలు ఎప్పుడు, ఎలా జరిగాయో తేల్చాలంటూ ఇంటెలిజెన్స్ అధికారులను విద్యాశాఖ కోరింది.


## కూలింది 12 ఏళ్ల పాత విమానం

**కుడి ఇంజన్‌కు రెండు నెలల క్రితమే మరమ్మతులు!**

**2025 మార్చిలోనే ఇన్‌స్టాల్ చేసినట్లు వెల్లడి**

**ఏడాది క్రితమే విమానానికి సీ–చెక్స్ పూర్తి**

**తదుపరి సీ–చెక్స్ ఈ ఏడాది డిసెంబరులో!**





## మూడోసారి

**ఫోన్‌ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు**

**9 గంటలపాటు ప్రభాకర్‌రావును విచారించిన సీట్ బృందం**

2



## ఏపీ డీపీఆర్‌ను అడ్డుకోండి

**టెండర్లను తక్షణమే నిలిపేయండి**

2

**బనకచర్ల –గోదావరి పీఎఫ్ఆర్‌ను తిరసరించండి**

**కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు మంత్రి ఉత్తమ్ లేఖ**



## మరోసారి ఆసుపత్రికి

**మరోసారి గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్**

**గంట పాటు అక్కడే ఉండి మెడికల్ చెకప్**

**ఆరోగ్యంపై డాక్టర్లు పలు సూచనలు చేసినట్లు సమాచారం**

2

## రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా చంద్రబాబు ప్రభుత్వమా ?

**బనకచర్లను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలం**

**వెంటనే సుప్రీంను ఆశ్రయించాలి**

**మాజీ మంత్రి హరీష్‌రావు**

2



కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలాంటిదేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ సర్కారు ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, ఇరిగేషన్ శాఖ మంత్రి ఏం చేస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## పారిశుద్ధ్య 'ఎమ్మెల్యే'

**పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తిన మిర్యాలగుడ ఎమ్మెల్యే**

**ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ**

**కాలినడకన ఇంటింటికి తిరిగి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన**

**పారిశుధ్య కార్మికుల పనులు పరిశీలన**



2

ఆరోగ్యమైన జీవనాన్ని సాగించాలంటే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు నేరుగా వాహనాన్ని నడుపుకుంటూ వెళ్లి చెత్తను సేకరించారు. ఆపై కాలినడకన ఇంటింటికి తిరిగి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మన ప్రజాప్రతినిధి
ఆదివారం 15-06-2025

### మూడోసారి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు సిట్ ఎదుట మూడోసారి విచారణకు హాజరయ్యారు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత ఇప్పటికే ఆయనను సిట్ అధికారులు రెండుసార్లు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఇవాళ 3వ సారి విచారణకు పిలిచింది. ఈ సందర్భంగా విచారణకు హాజరైన ప్రభాకర్?రావును సిట్? 9 గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించింది. ప్రణీత్‌రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ప్రభాకర్?రావును సిట్ విచారించింది.మరో వైపు శుక్రవారం ప్రణీత్‌రావును విచారించిన సిట్ అధికారులు ఆయన నుంచి నమోదు చేసిన వాంగ్మూలం ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించనున్నారు. ప్రణీత్‌రావును కూడా ప్రభాకర్‌రావుతో కలిసి ప్రశ్నించే అవకాశం ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారు? హార్డ్ డిస్కులను ఎవరి ఆదేశాలతో ధ్వంసం చేయాల్సి వచ్చింది? ఎంత మంది ఫోన్లు ట్యాపింగ్ చేశారు? వారిలో అధికారులతో పాటు పొలిటికల్ లీడర్స్‌ఫోన్లు కూడా ఉన్నాయా అనే కోణాల్లో వారిద్దరిని సిట్? అధికారులు విచారించే అవకాశం ఉంది.

### మరోసారి ఆస్పత్రికి

హైదరాబాద్: తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ శనివారం మరోసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షల కోసం హస్పిటల్?కు చేరుకున్నారు. మరోవైపు జనరల్ చెకప్‌ఆరోగ్య పరీక్షల్లో భాగంగా కేసీఆర్ శుక్రవారం(జూన్ 13)న కూడా ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. మధ్యాహ్నం 2 గంటల 30నిమిషాలకు ఆసుపత్రికి వచ్చిన కేసీఆర్ గంట పాటు అక్కడే ఉన్నారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు, ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్‌కు పలు మెడికల్ టెస్టులు చేశారు. ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది లేదని వైద్యులు తెలిపినట్లు సమాచారం. అయినా సరే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్లు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

### పారిశుద్ధ్య కార్మికుడి అవతారం

మిర్యాలగూడ: ఆరోగ్యమైన జీవనాన్ని సాగించాలంటే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు నేరుగా వాహనాన్ని నడుపుకుంటూ వెళ్లి చెత్తను సేకరించారు. ఆపై కాలినడకన ఇంటింటికి తిరిగి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుదాం : ముందుగా ఉదయం 5 గంటలకు నేరుగా వెళ్లి పారిశుద్ధ్య కార్మికుల పనితీరుని పరిశీలించారు. పట్టణ పరిశుభ్రత విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడను పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం వేయరాదని చెప్పారు. పొడి చెత్త, తడి చెత్తలను వేరువేరుగా సేకరించి, మున్సిపాలిటీ వాహనాల్లోనే డంపింగ్ యార్డ్‌కు తరలించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. మిర్యాలగూడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు

### అన్నీపంచాయితీలలో కాంగ్రెస్ గెలవాలి

ఖమ్మం

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలేం మండలంలోని 37 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని రఘునాథపాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందుకు అనుగునంగా అందరు కృషి చేయాలని . పదవులు అందరికి రావని, పని చేసే ప్రతి కార్యకర్త కాలర్ ఎగరవేసుకునేలా చేస్తానని ఏ ఒక్కరు కంగారు పడవద్దని, కష్టపడే వాళ్లకు పదవులు వచ్చే అవకాశం ఉందని భరోసా ఇచ్చారు. మీరు పదవులలో కూర్చుంటే మీరు నాకు ఇచ్చిన స్థానానికి విలువ ఉంటుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన జరిగిందని, కులాగణన చేయగలిగిన దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే ఉందని, రాహుల్ గాంధీ ఆలోచనలతో దేశ ప్రధాని మోడీ కులాగణన చెయ్యక తప్పడం లేదని, రేపు కర్ణాటక లో కులగణన జరుగనుందని, ఎస్సి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉద్యోగాలు కూడా ఇస్తా అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, అభివృద్ధి గురించి నాకు గుర్తు చేయడమే అది అవ్వడం అవ్వకపోవడం నేను చూసుకుంటానని, నేను గెలిచిన తర్వాత రోజు విడిచి రోజు మీ మధ్యలో ఉంటున్నానని, నాకు మీరు ఇచ్చిన గౌరవం జన్మ జన్మలకు మర్చిపోనని, మీ గ్రామాల్లో ప్రతి గ్రామానికి మంచి నీళ్ళు ఇచ్చిన ఘనత నాదే,ఇప్పటికే 5, 6 వందల కోట్ల నిధులు తీసుకుని వచ్చా రఘునాథపాలెం మండలానికి, ఇంకా ఎన్ని వందల కోట్లు అయినా తీసుకుని వస్తానని, 21 వేల కోట్లు రైతు బంధు కింద ఇచ్చామని అన్నారు.

# తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా.. చంద్రబాబు ప్రభుత్వమా?

హైదరాబాద్: కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలాంటిదేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ సర్కారు ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, ఇరిగేషన్ శాఖ మంత్రి ఏం చేస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టులపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన పలు విమర్శలు గుప్పించారు. ఏపీ సర్కారు ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోందని హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారని హరీశ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు.కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని హరీశ్‌రావు అన్నారు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద తెలంగాణకు గుండు సున్నా అని వివరించారు. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే తెలంగాణకు సున్నా ఇదీ దిల్లీ పాలకుల వైఖరని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి - బనకచర్లను అడ్డుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా తాము మద్దతిస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా లేక చంద్రబాబు డైరక్షన్‌లో నడుస్తున్న ప్రభుత్వమా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గోదావరి -బనకచర్లపై అఖిలపక్షంతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నీతి ఆయోగ్‌సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి బనకచర్ల గురించి అడగాలని హరీశ్‌రావు కోరారు.

## 'నకిలీ' టీచర్లు

నకిలీ ధ్రువపత్రాలతో కొందరు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైనట్లు గుర్తించిన నేపథ్యంలో వారి విద్యార్హతలపై ఇంటెలిజెన్స్ అధికారులు విచారణను ప్రారంభించారు. హైదరాబాద్? జిల్లాలో డీఎస్సీ-2024 ఉత్తీర్ణులైన వారిలో 34 మంది అభ్యర్థులు నకిలీ పత్రాలు సమర్పించినట్లు తేలడంతో వారికి నియామక పత్రాలు ఇవ్వనేలేదు. తాజాగా హైదరాబాద్‌లోని ఓ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు రిజర్వేషన్ పొందేందుకు నకిలీ కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి ఉద్యోగంలో చేరినట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించారు.దీంతో ఆమెను విధులకు హాజరు కావొద్దని విద్యాశాఖ ఆదేశించింది. అక్రమాలు ఎప్పుడు, ఎలా జరిగాయో తేల్చాలంటూ ఇంటెలిజెన్స్ అధికారులను విద్యాశాఖ కోరింది. దీంతో ఈ 35 మందితో పాటు మరికొందరి విద్యార్హతలపైనా అధికారులు విచారణ చేపట్టారు. నియామక పత్రాలు ఇవ్వకుండా నిలిపివేసిన 34 మందిలో 11 మంది హైదరాబాద్?లోని ఒక ప్రభుత్వ కార్యాలయంలో పొరుగు సేవల విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే అదే సమయంలో ఏపీలో డీఎడ్? చదివినట్లు సర్టిఫికెట్లు తీసుకున్నారని తేలింది. తరగతులకు హాజరు కాకుండానే వీరు డీఎడ్ పూర్తి చేసినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు. మిగిలిన 23 మంది హైదరాబాద్‌లోని ప్రైవేటు స్కూళ్లలో చదివినట్లు పత్రాలు సమర్పించి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపిక అయ్యారు. పొరుగు జిల్లాలకు చెందిన వీరంతా హైదరాబాద్‌స్థానికత కోసం నగరంలోని మూతపడిన ప్రైవేటు పాఠశాలల్లో చదివినట్లు తప్పుడు బోనఫైడ్ పత్రాలు సమర్పించినట్లు తేలింది..

### కూలింది 12 ఏళ్ల పాత విమానం-

ఢిల్లీ: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద కారణాలను తెలుసుకునే దిశగా అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతోంది. దీనిపై ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తో పాటు నిపుణులతో కూడిన హైలెవల్ కమిటీ విచారణ జరుపుతున్నాయి. ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా 171 విమానానికి సంబంధించిన అన్ని రకాల సాంకేతిక సమాచారాన్ని కూడగట్టి, ప్రమాద కారణాలను గుర్తించేందుకు యత్నిస్తున్నారు. ఈక్రమంలోనే ఆ విమానం నిర్వహణ, ఇంజిన్ల పనితీరుతో ముడిపడిన కీలక వివరాలను అధికార వర్గాలు వెల్లడించాయి. అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం 'బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్' రకానికి చెందింది.ఇది జూన్ 12న (గురువారం) మధ్యాహ్నం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే కూలిపోయింది. ఈ విమానానికి చివరిసారిగా 2023 జూన్‌లో సమగ్ర నిర్వహణపరమైన తనిఖీలు(సీ- చెక్స్) జరిగాయి. తదుపరి సీ- చెక్స్ ఈ ఏడాది డిసెంబరులో జరగాల్సి ఉంది.

విమానాల సమగ్ర నిర్వహణపరమైన తనిఖీలను సంక్షిప్తంగా సీ-చెక్స్ అని పిలుస్తుంటారు.ఈ విమానం సీ-చెక్స్‌ను ఏఐ ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించింది.ఈ ఫ్లైట్ దాదాపు 12 ఏళ్లు పాతది.ఈ విమానంలోని కుడి భాగంలో ఉండే ఇంజిన్‌ను పూర్తిస్థాయిలో రిపేరింగ్ ద్వారా పునరుద్ధరించారు. దాన్ని 2025 మార్చిలోనే విమానంలో ఇన్‌స్టాల్ చేశారు. విమానంలోని ఎడమ భాగంలో ఉండే ఇంజిన్‌ను దాని తయారీ సంస్థ నిబంధనల ప్రకారం 2025 ఏప్రిల్‌లోనే తనిఖీ చేయించారు.ప్రమాదానికి గురైన విమానంలో అమెరికాకు చెందిన జీఈ ఏరోస్పేస్ కంపెనీ తయారు చేసే జెనెక్స్ ఇంజిన్లు ఉండేవి.విమానంలోని ఇంజిన్ల పనితీరులో ఎన్నడూ ఎలాంటి సమస్యలూ రాలేదని అధికార వర్గాలు తెలిపాయి.ఈ అంశంపై ఎయిర్ ఇండియా నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన జారీ కాలేదు.

### ఇండస్ట్రీ అభివృద్ధికి సహకరిస్తాం

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, వచ్చే 10 ఏళ్ల నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించాలంటే సినీ పరిశ్రమ కూడా అభివృద్ధి సాధించాలి. సినిమా రంగం అభివృద్ధి సాధించడానికి పరిశ్రమకు ఏం కావాలో చెప్పండి. ఏ హోదాలో ఉన్నా మీకు అండగా నిలబడుతా. అన్ని రకాల ప్రోత్సాహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలంగాణకు ఎవరైనా రావొచ్చు. ఎవరైనా వాణిజ్యం నిర్వహించవచ్చు. 500 ఫార్చ్యూన్ కంపెనీల్లో 85 కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ప్రపంచ నగరాలతో పోటీ పడదలచుకున్నాం. తెలుగు సినీ పరిశ్రమలను గుర్తించడానికి 1964 లో ఈ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించి అప్పటి నుంచి 2014 వరకు నిరాటంకంగా నిర్వహించారు. వివిధ కారణాల చేత 14 ఏళ్ల కిందట ఆగిపోయిన సినిమా అవార్డుల ప్రదానోత్సవాన్ని పునరుద్దరించాలని దిల్‌రాజు ప్రతిపాదించారు. వాటిని పునరుద్దరించడమే కాకుండా గడిచిన పదేండ్ల కాలంలో ప్రతిభ కనబరిచిన అందరినీ అభినందించాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. అందుకు సహకరించిన సినీ రంగానికి అభినందనలు. కొన్ని అంశాల్లో ప్రభుత్వ నిర్ణయాలు కఠినంగా కనిపిస్తాయి. కానీ ప్రభుత్వం సినిమా రంగాన్ని అభిమానంగా చూస్తుంది. ఇప్పుడే కాదు గతంలోనూ మా ప్రభుత్వాలు సినిమా రంగాన్ని గౌరవించింది. ఇంత అద్భుతమైన కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వహకులకు, అందుకు సహకరించిన సినీ రంగ ప్రముఖులందరికీ అభినందనలు.గద్దరన్న స్ఫూర్తితో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ భాగస్వామ్యం కావాలి. అందరం కలిసికట్టుగా తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలి. తెలంగాణను అభివృద్ధి వైపు నడిపించడంలో కళా చైతన్యం తోడుగా నిలవాలి.." అని ముఖ్యమంత్రి కోరారు.2014 నుంచి 2024 వరకు ప్రతి ఏటా ఆయా కేటగిరీల్లో ఎంపికైనా ఉత్తమ చిత్రాలతో పాటు నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సంగీత, సాహిత్యకారులు, సాంకేతిక నిపుణులు, చిత్రపరిశ్రమలో విశేష కృషి చేసిన ప్రముఖులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.

## ఏపీ డీపీఆర్‌ను అడ్డుకోండి

### కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు

### మంత్రి ఉత్తమ్ లేఖ

**హైదరాబాద్, జూన్14 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్ (పీఎఫ్‌ఆర్)ను తక్షణమే తిరసరించాలని కోరుతూ కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం లేఖ రాశారు. జీబీ లింక్ ప్రాజెక్టు డీపీఆర్‌ను అడ్డుకోవడంతోపాటు, ఏపీ చేపట్టనున్న టెండర్ల ప్రక్రియను కూడా అడ్డుకోవాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు దకాల్సిన గోదావరి నదీ జలాల వాటా హకును ఇది ప్రత్యక్షంగా ధికరించడమే అవుతుందని పేర్కొన్నారు. జూన్ 2న నిర్వహించిన సమావేశంలో ఏపీ ప్రభుత్వానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సజ్జన్‌యాదవ్ చేసిన సూచనలను బట్టి అప్పటికే పీఎఫ్‌ఆర్‌ను ఆమోదించినట్టు భావించాల్సి వస్తున్నదని తెలిపారు. డీపీఆర్ సమర్పించడమంటే కేంద్ర జల వనరుల సంఘం ఆమోదించినట్టు అవుతుందా? అని ఉత్తమ్ ప్రశ్నించారు. నిధుల కోసం కేంద్రాన్ని ఏపీ ఒత్తిడి చేసిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. కేంద్ర జలవనరుల సంఘంతోపాటు గోదావరి-కృష్ణా రివర్ బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఈ ప్రాజెక్టు ప్రక్రియ ముందుకు సాగుతున్నదని మండిపడ్డారు. జీడబ్ల్యూడీటీ అవార్డు ప్రకారం 1,486 టీఎంసీల్లో 968 టీఎంసీలు తెలంగాణకు కేటాయించారని, ఆ నీటి వాటాకు కేంద్ర జల వనరుల సంఘం, జీఆర్‌ఎంబీ ఆమోదం కోసం వేచి చూస్తున్న తరుణంలో ఏపీ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను ఎలా ప్రతిపాదిస్తుందని ప్రశ్నించారు. నీటి కేటాయింపులు లేకుండా ప్రాజెక్టులు నిర్మించే నైతికత ఏపీకి ఎకడిదని నిలదీశారు. వాస్తవానికి ట్రిబ్యునల్‌లో వరద నీరనే ప్రస్తావనే లేదని తేల్చిచెప్పారు. కేంద్రం తీసుకునే నిర్ణయాలు తెలంగాణ ప్రాంతాన్ని గందరగోళంలోకి నెట్టి వేస్తున్నాయని, నిబంధనల ప్రకారం బనకచర్ల ప్రాజెక్ట్ అంశంపై జోక్యం చేసుకుని టెండర్ల ప్రక్రియను నిలువరించాలని మంత్రి డిమాండ్ చేశారు. లేదంటే న్యాయపోరాటానికి సిద్ధమవుతామని మంత్రి హెచ్చరించారు.

# డిగ్రీ కాలేజీలో ఘనంగా

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం





**-రక్త దానం- ప్రాణ దానం**

**-రక్తం వస్తుంది కానీ ప్రాణం రాదు ఎన్ సి సి క్యాడెట్లు**

**-రక్తదానం చేయండి, ఆశను ఇవ్వండి మేము ప్రాణాలను కాపాడుతాము అని అంటున్నరు**

**-సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) ఎన్ సి సి క్యాడెట్లు**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట, జూన్ 15:9 తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి(ఆర్మీ వింగ్) కరీంనగర్ లో భాగమైన కళాశాల ఎన్ సి సి యూనిట్ బెటాలియన్ ఆదేశాల మేరకు జూన్ 14 శనివారం నాడు కళాశాలలో ఎన్ సి సి యూనిట్ ఆధ్వర్యములో , సిద్దిపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 10 మంది ఎన్ సి సి క్యాడెట్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దాదాపు 72 మంది ఎన్ సి సి క్యాడెట్లు రక్తదానం ప్రాముఖ్యత గురించి, ప్రాణం విలువ గురించి, రక్తదానం చేయాలసిన ఆవశ్యకత గురించి ప్రతి ఒక్కరి అవగాహన కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ శిబిరంలో కళాశాల ఎన్ సి సి కేర్ టేకర్ బి.కృష్ణయ్య , ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ - సిద్దిపేట బ్లడ్ బ్యాంక్ ప్రాంతీయ వైద్య అధికారి డా. సదానందం, డా. జి. శ్రావణి, కనకచంద్రం, అంజయ్య, శ్రీనివాస్, ప్రణిత్, రమేష్,బాలాగౌడ్, బేతయ్య, ఎన్ సి సి క్యాడెట్లు పాల్గొన్నారు.



# ఘన వీడ్కోలు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించి సింగరేణి కాలరీస్ డైరెక్టరుగా బదిలీ అయిన గౌతం పొట్రు ను జిల్లారెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. గౌతం పొట్రు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరుగా 2023 అక్టోబరు 13న బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం ఎనిమిది నెలలు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజేయందర్ రెడ్డి, డిఆర్ ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్, జిల్లాలోని తహాశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు జ్ఞాపికను అందించి, శాలువాలు కప్పి, పూలమొక్కలు, పూలబోకేలతో ఘనంగా సత్కరించి ఘనంగా విడ్కోలు పలికారు.

# ఆకస్మికంగా తనిఖీ



మనప్రజాప్రతినిధి//మేడ్చలకాప్రా:కుషాయిగూడ బస్తి దవాఖాన నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.దవాఖాన లో నెలకొన్న ప్రధాన సమస్య నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్లు ,దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# చర్లపల్లి నీ అభివృద్ధి చేస్తా



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా :చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కుషాయిగూడ, విఎన్ రెడ్డి నగర్ , తర్వాత సాయి కృష్ణ ఎంక్లేవ్ , శివ సాయి నగర్, న్యూ వాసవి శివ నగర్, వైష్ణవి ఎంక్లెవ్ , సోనియా గాంధీ నగర్ డిసి కాలనీ, చర్లపల్లి విలేజ్ , బి.ఎన్ రెడ్డి నగర్ లో మంజూరు చేయించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించడానికి మరియు కాలనీల సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటించారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వాటర్ వర్క్స మరియు జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని పనులను ఎమ్మెల్యే దగ్గర వుండి పరిశీలించారు.పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే కుషాయిగూడ లోని బస్తి దవాఖాన నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయానికి రావాలని ఆదేశించారు.అంగడివాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు.ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు కోర్టు నోటీసు

కల్లూరు//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 14:కల్లూరు కు చెందిన కేలోతు కృష్ణ సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తుదారుడు అడిగిన సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులకు కోర్టు నోటీసు జారీ చేసింది నోటీస్ కేసు నెంబర్న19948/-/2022 తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్



TELANGANA INFORMATION COMMISSION
(Under Right to Information Act, 2005)
D.No.5-4-399, Samachara Hakku Bhavan (Old ACB Building), '4' Storied Commercial Complex
Housing Board Building, Mojam-Jahi-Market, Hyderabad – 500 001
Phone: 040-24740665 (o), Email Id: sic2-tsic@telangana.gov.in

NOTICE

Case No. 19948/SIC-MP/2022 Date:09-06-2025

Ref: - 1. 6(1) Application dated 21-01-2022 filed before the PIO.
2. 19(1) 1st Appeal dated 06-12-2022 filed before the 1st Appellate Authority.

&&&

Whereas Sri Keloth Krisha has filed an appeal U/s 19(3) of the RTI Act, 2005 before this Commission against the Public Authority; and whereas the said appeal is posted for hearing on 18th day of June, 2025 at 10.30 A.M.

A. The Respondents are hereby directed to appear in person before the Commission at 10.30 A.M on 18th day of June, 2025 at Court Hall No.2, Room No.GF-5, Ground Floor along with written affidavits containing:

(i) the action taken (point wise) on 6(1) application / 19(1) appeal.

(ii) copies of information furnished to the appellant and proof of dispatch / receipt / acknowledgement by the appellant.

(iii) point wise counter on the 2nd appeal along with enclosed affidavit duly filled in all respects; and

(iv) the Respondents shall produce a copy of the 4(1) (b) and Registers I & II data for the perusal of State Information Commission.

B. The Appellant to attend the hearing on the said date and time along with affidavits containing the:

(i) points for which information is not furnished; and

(ii). Points for which information furnished is unsatisfactory / incorrect / false giving complete justification in support of his claim.

(iii). The Appellant should bring with him all the connected records, such as, 6(1) application, 19(1) application, copy of the information furnished by the PIO, if any, etc.

All Appeals will be decided on the basis of material placed before the Commission and as per the merits of the case.

Given under the seal of the Telangana State Information Commission on this, the 09th day of June, 2025.

Encl: - (i). 6(1) application; (ii). 19(1) 1st appeal; (iii). 19(3) 2nd appeal; (iv). Blank Affidavit form

// BY ORDER //

SECTION OFFICER
SIC-MP

To

Appellant : Sri Keloth Krishna S/o Bagisha, Obularao Banjara Village, Kalluru Mandal, Khammam District-507209.

Respondent : The Public Information Officer ( RTI Act,2005)
O/o the Telangana State Commission for SC's & ST's, Nampally, Hyderabad- 500002.

Copy to: The First Appellate Authority (U/RTI Act, 2005)
O/o the Telangana State Commission for SC's & ST's, Nampally, Hyderabad- 500002.

Note: In case the 6(1) application was transferred to some other PIO u/s 6(3) of RTI Act, a copy of this notice should be transmitted by the PIO mentioned above, to the deemed PIO to also attend the hearing in the Commission on the said date and time.

**-సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తుదారుడికి సమాచారం ఇవ్వని అధికారులకు కోర్టు నోటీసు**

ఆఫీసర్ సమాచారం ఇవ్వలేదు ఎస్సీ ఎస్టీ కమిషన్ అప్పిలేట్ అధికారి కూడా సమాచారం ఇవ్వలేదు ఈ ఇద్దరిపై తెలంగాణ రాష్ట్ర ప్రథమ సమాచార కమిషన్ కోర్టులో కేసు నమోదు అయినది వీరిద్దరిని తేదీ 18 % శీట జీబఅవ ,2025 ఫ్ 10,30 కమిషన్ కోర్టుకు హాజరుకావాలని నోటీసు జారీ చేశారు తెలంగాణ రాష్ట్ర అత్యున్నతమైన న్యాయస్థానం ఎస్సీ ఎస్టీ కమిషన్ అంత పెద్ద వ్యవస్థలో సమాచారం ఇవ్వకుండా అధికారులు మోసపూరితమైన వ్యవహారాలపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఎస్సీ ఎస్టీ కమిషన్ అధికారులకు కొరడా జులిపిస్తుంది న్యాయం గెలవడానికి సమాచార కమిషన్ ప్రజల పక్షాన పనిచేయాలని అందరం కోరుకుందామని కెలోతు కృష్ణ అన్నారు

# కలెక్టర్ గా

## మిక్కిలినేని మను చౌదరి



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజ్గిరి :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మిక్కిలినేని మను చౌదరి జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో మేడ్చల్ %-%మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు వేదోచ్చరణ మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డిఓలు, జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మార్వోలు, పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.



# నిరంతరం ప్రజల కోసం



మనప్రజాప్రతినిధి//ఏర్పేడు: 14-6-2025 శనివారం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమీ ప్రభుత్వం గౌరవ విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారి సారధ్యంలో తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లల తల్లుల అకౌంట్లు ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు జమ చేయడం దానిమీద హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు ఏర్పేడు మండల బండారుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి చిత్రపటాల కు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి మరియు తల్లికి వందనంలో అమౌంట్ పడినటువంటి తల్లులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్షీరాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా వారి చిత్రపటాలకు పెద్ద ఎత్తున మహిళలు పాలాభిషేకం నిర్వహించి మా కుటుంబాల్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంత మంది బిడ్డలకు తల్లికి వందనంతో ప్రతి ఒక్కరు అకౌంట్లో 13 వేల రూపాయలను జమచేసి 2000 రూపాయలు మా బిడ్డలకు సంబంధించిన స్కూల్ అభివృద్ధికి వాడుకునే విధంగా ఏర్పాటు చేసినటువంటి చంద్రబాబు నాయుడు గారికి లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అందుకే ఈరోజు వారికి పాలాభిషేకం నిర్వహించాం అదేవిధంగా వారికి రుణపడి ఉంటామని అన్నారు ఇద్దరు బిడ్డలకి తల్లికి వందనం వచ్చిన సందర్భంగా వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమంలో మాట్లాడుతూ గతంలో మాకు ఒక బిడ్డకి వచ్చింది మరి ఈరోజు ఇద్దరు బిడ్డలకు మాకు తల్లికి వందనం డబ్బులు రావడం ఆనందంగా ఉంది దానికి సంబంధించి చంద్రబాబు నాయుడు గారికి రుణపడి ఉంటామన్నారు గతంలో వైసిపి పాలనలో మాకు అందరు బిడ్డకి అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒకరికి ఇచ్చి మోసం చేశారన్నారు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సెక్స్ పథకాలలో భాగంగా ఈ యొక్క తల్లికి వందనాన్ని అమలు చేసినటువంటి కూటమి ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడు గారికి లోకేష్ గారికి రుణపడి ఉంటామన్నారు అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ఇబ్బందుల్లో ఉన్న కష్టాలు నష్టాల్లో ఉన్న మరి ఇచ్చిన మాట ప్రకారం గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు తల్లికి వందనం పేరుతో రాష్ట్రంలో 67 లక్షల 27 వేల పైచిలుకు పిల్లల విద్యకు సంబంధించి తల్లుల అకౌంట్ లోకి సుమారు 8745 కోట్లను ఒకే రోజు జమ చేసినటువంటి ప్రభుత్వ ఏదన్న ఉందంటే అది చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం అన్నారు గతంలో వైసిపి ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో జగన్మోహన్ రెడ్డి అందరు బిడ్డలకు ఇస్తానని చెప్పి ఒకే బిడ్డకు ఇచ్చి మోసం చేయడం జరిగిందన్నారు ఆరోజు జగన్మోహన్ రెడ్డి 42 లక్షల మందికి అమ్మఒడి ఇస్తే ఈరోజు చంద్రబాబు నాయుడు గారు లోకేష్ గారు 67 లక్షల 27 వేల మంది కి తల్లికి వందనం ఇచ్చి అందరు బిడ్డల్ని చదువుకి ఆగకుండా వెళ్లే విధంగా ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిది కూటమీ ప్రభుత్వం అన్నారు ఆరోజు వైసిపి ప్రభుత్వం 5000 కోట్లు ఖర్చు చేస్తే ఈరోజు చంద్రబాబు నాయుడు గారు 8745 కోట్లు పైచిలుకు ఖర్చు చేయడం జరిగిందన్నారు కాబట్టి అటువంటి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికి మీరంతా కూడా ఆశీస్సులు ఇచ్చి పది కాలాలు పాటు కాపాడుకోవాలని గురవారెడ్డి అన్నారు ఎంతో సంతోషంగా ఈరోజు చదువుకునే పిల్లలు తల్లులు కుటుంబాలు ఆనందంగా ఉన్నారని అన్నారు అదేవిధంగా అన్నదాత సుఖీభవ కూడా మొదటి విడత 20వ తారీఖున రైతులు ఖాతాల్లో చంద్రబాబు నాయుడు గారు జమ చేస్తున్నారన్నారు అధికారంలో కి వచ్చిన సంవత్సర కాలంలో పెన్షన్ల కొరకే సంవత్సరంలో 34 వేల కోట్లను ఖర్చుపెట్టిన సంక్షేమ ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం అన్నారు సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్లల్లో అందించే సామర్థ్యం ఉన్న మహానేత ఒక పరిపాలన అధ్యక్షుడు నిరంతరం ప్రజల కోసం తపన పడే నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు అన్నారు కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే బాధ్యత కూటమీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి ది అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి తోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ పార్టీ నాయకులు ధనంజయులు శంకర్ రెడ్డి దామోదర్ రెడ్డి వెంకటేష్ మురళి విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి వైస్ చైర్మన్ శారద మహిళా నాయకులు మునెమ్మ పెద్ద ఎత్తున మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఏసీబీ నోటీసులు పై
## తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు కి ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ గారిని సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ గారినివిచారించడం చట్ట వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆయన చెప్పారు.ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు.

# క్రమశిక్షణతో వాహనాలు నడపాలి




మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా : విద్యాసంస్థల యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలి.పోలీసు తనిఖీలు నిర్వహిస్తాం. రోడ్డు భద్రత, వాహన నియమనిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు. కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.విద్యాసంస్థలు, పాఠశాలలు ప్రారంభమైనాయి ఈ సందర్భంగా పాఠశాలలకు విద్యార్థులను రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్ లో ఉండాలని, వాహనాల నిర్వహణలో నియమనిబంధనలు పాటించాలని, స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి, లోపాలు సవరించుకోవాలి అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ విద్యాసంస్థల యాజమాన్యాలను, వాహనాల యజమానులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యాసంస్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు, వ్యానులు, ఆటోలు, ఇతర రవాణ తరహా వాహనాలు ఏవైనా మంచి కండిషన్ లో ఉండాలని, వాటిని నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలి అన్నారు. వాహన సామర్ధ్యానికి మించి పిల్లలను రవాణా చేయవద్దు అన్నారు. వాహనాల్లో మ్యూజిక్ పరికరాలు ఉపయోగించవద్దు అని అన్నారు. అతివేగంగా వాహనాలు నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, రోడ్డు క్రాసింగ్ ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలి అన్నారు. విద్యార్థులను తీసుకొచ్చే క్రమంలో అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. పోలీసు తనిఖీలు నిర్వహిస్తాం నిభందనలు పాటించకపోతే చర్యలు తప్పవు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు

**-స్కూల్ పిల్లలను రవాణా చేసే వాహనాలు మంచి స్థితిలో ఉండాలి.**
**డ్రైవర్స్ క్రమశిక్షణతో స్కూల్ వాహనాలు నడపాలి**

# చట్టాలపై అవగాహన




మనప్రజాప్రతినిధి//ఉమ్మడి వరంగల్: -సఖి లీగల్ అడ్వైజర్ అనూష హన్మకొండ జిల్లా హసన్ పర్తి, దేవన్నపేట్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సఖి లీగల్ అడ్వైజర్ అనూష ముఖ్య అతిథిగా హాజరయ్యారు సఖి వన్ స్టాప్ సెంటర్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని ఐదు రకాల సేవలు కౌన్సిలింగ్ సహాయం, న్యాయ, వైద్య, పోలీస్, తాత్కాలిక వసతి సేవల గురించి వివరించారు సఖి సెంటర్ 24 గంటలు పని చేస్తుందని సమస్య ఉన్న మహిళలు 181 మహిళ హెల్ప్ లైన్, చైల్డ్ లైన్ నెంబర్ 1098, 0870-2452112, 7382983088 అను నెంబర్లకు కాల్ చేసి బాధిత మహిళలు సహాయం పొందవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో కుమార్, సీసీలు, సఖి కేసు వర్కర్ భారతి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులకు
## శంకుస్థాపన ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//వేండ్చల్ ఉప్పల్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రమ్మపూరి, మీన నగర్ కాలనీ లో 21 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి గారితో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మతోన్మాదం వల్ల ప్రాథమిక హక్కులకు రక్షణ

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 14: మను ధర్మాన్ని రక్షించేందుకే బీజేపీ పాలనలో కాషాయ సంఘ పరివారం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తోందని విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ రమేష్ పట్నాయక్ అన్నారు. శనివారం సత్తుపల్లి కళాభారతిలో బత్తుల వెంకటేశ్వరరావు జీవన రేఖలు పుస్తకావిష్కరణ జరిగింది. అనంతరం బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు కొండపల్లి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మతోన్మాదం - మను ధర్మం అంశం పై రమేష్ పట్నాయక్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ వర్ణ ధర్మం వలన భారతదేశంలో నిచ్చెనమెట్ల సమాజం ఆర్భవించిందన్నారు. మనుధర్మం- మతోన్మాదం జోడెడ్ల లాంటివని,వీటి వల్ల మత,కుల,భాషా, ప్రాంతీయ,లింగ ఆధిపత్యాలు పెరుగుతాయన్నారు. ఇవన్నీ విడదీయలేని ఒకే చెట్టు కొమ్మలాంటివన్నారు.మతోన్మాదం వల్ల స్వాతంత్రోద్యమ పోరాట ఫలితంగా రాజ్యాంగంలో సాధించుకున్న ప్రాథమిక హక్కులపై దాడి జరుగుతుందన్నారు. కార్మికులు, రైతులు, ఉద్యోగులు,ఇతర అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు.మధ్యయుగాల్లో కూడా అన్ని మతాల ప్రజలు సామరస్యంగా కలిసిమెలిసి జీవించారని గుర్తు చేశారు.ఆనాడు మత ఘర్షణలు జరగలేదన్నారు. రాజ్య విస్తరణ కోసమే ఆనాడు యుద్ధాలు జరిగాయి తప్ప మతవ్యాప్తి కోసం జరగలేదన్నారు. భక్తి ఉద్యమం కూడా వ్యాప్తి చెందిందన్నారు.బత్తుల స్ఫూర్తితో ఉద్యమించాలి : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

# నేడు మాత నల్ల పోచమ్మ బోనాల



మనప్రజాప్రతినిధి మెదక్ జూన్ 14:మృగశిర కార్తెలు పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలో ని ఆటోనగర్ లో వెలిసిన మాత నల్ల పోచమ్మ ఆలయం లో ఆదివారం సాయంత్రం 6 గంటలకు బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు లింగారెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి వేధా బ్రహ్మన పండితులతో వెధమంత్రోచరణాల మధ్య పంచామృతంతో అభిషేకం పట్టు వస్త్రాలతో అత్యంత సుందరంగా వివిధ పుష్పాలతో అలంకరణ, విశేషాలంకరణ ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పణ మరియు సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి బండ్ల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ మరియు పరిసర గ్రామాలలోని ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై ఆలయ ధర్మకర్తలు కోరారు.

# బొమ్మ బోడుసు






**-బొమ్మ బోడుసు ఆడుతున్న వారి పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..**

**-నిందితుల పట్టివేత**

మనప్రజాప్రతినిధి మెదక్, పాపన్నపేట జూన్ 14: జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలో నాగసానిపల్లి గ్రామ శివారులో బొమ్మ బోడుసు ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు శనివారం టాస్కోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించారు. ఈ రైడ్ చేయగా బొమ్మ బోడుసు ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఆటలో పాల్గొన్న వారి పై కేసు నమోదు చేసిన పోలీసులు వారి వద్ద ఉన్న 14,330/- రూపాయల నగదు అలాగే 3 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకొని పాపన్నపేట పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు సిసి ఎస్ ఇన్స్పెక్టర్ డి. రాజా రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఈ విషయం పై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించామన్నారు.ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్ లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్, జూదం, పేకాట ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దు, ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డొద్దని తెలియజేశారు. పేకాట, ఆన్ లైన్ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం పోలసులకు ఇవాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈకార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ డి.రాజా రెడ్డి, పిసిలు నాగరాజు, దత్తు, చిట్టిబాబు, .ప్రశాంత్, బి. ప్రశాంత్ ఆంజనేయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజీయే రాజ మార్గం



**-సిసి నెం 09/2019 ఏడు సంవత్సరాల పోలీస్ కేసు పరిష్కారం.**

**-రాజీ చేయదగ్గ కేసులలో కోపతాపాలు మర్చిపోయి ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవడమే ఉత్తమం.**

**-జాతీయ లోక్ అదాలత్ క్రమంలో భాగంగా ప్రసంగించిన న్యాయమూర్తి.**

**-ఎం. హేమలత,జూనియర్ సివిల్ జడ్జ్ చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**

మనప్రజాప్రతినిధి//మెదక్ నర్సాపూర్ :జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల ప్రకారం, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి ఎం. హేమలత. జూనియర్ సివిల్ జడ్జ్ చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ వారు మాట్లాడుతూ నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్నటువంటి సిసి నెంబర్:09/2019 పోలీస్ కేసును బాధితుడు తలారి విట్టల్, నిందితులు: కంచనపల్లి పోచయ్య, కంచన్పల్లి శ్రీకాంత్, కంచన్పల్లి పోచమ్మ, ఇరువురి మధ్య రాజీ కుదుర్చుకొని జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించబడిందని అన్నారు. అనంతరం జాతీయా లోక్ అద్దాలకును పురస్కరించుకొని న్యాయుమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరువర్గాలు తగదా పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం కంటే రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొని ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు,నర్సాపూర్ కోర్టులో చాలా రోజులుగా కొనసాగుతున్న పోలీస్ కేసును జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరిస్తూ, బ్యాంకు పి.ఎల్.సి. ల ద్వారా వివిధ బ్యాంకులలో మొండి బకాయిలను కూడా పరిష్కరించడం జరిగింది ఉన్నారు.ఈ కార్యక్రమంలో: ఆర్. రాఘవేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్. పి.సుధాకర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది. నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, నర్సాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ లింగం, లోక్ అదాలత్ న్యాయవాది, లీగల్ సర్వీస్ న్యాయవాది, కోర్టు న్యాయవాదులు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి




మనప్రజాప్రతినిధి//సంగారెడ్డిమండల్: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి కుల వివక్ష వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కెవిపిఎస్ సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులు ప్రారంభం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనువాదులు కుట్రలు కుతంత్రాలు చేస్తుందని రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు. ఈ రోజు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులు సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ప్రారంభమైనాయి.ఈ క్లాసులకు ముఖ్య అతిథిగా హాజరైన అతిమేల మానిక్ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలు గల కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ చేశారు..ఈ సందర్భంగా అతిమేల మాణిక్, మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారు..కాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడిన గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి నుంచి వెంటనే సస్పెండ్ చేసి తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలను కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాని హెచ్చరించారు. జిల్లాలో దళితులపై వివక్ష అవమానాలు దాడులు జరుగుతున్న పోలీసులు, అధికార యంత్రాంగం బాధితుల పక్షాన ఉండకుండా, నిందితుల పక్షాన ఉంటున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిపార్సులను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. జిల్లాలో పౌర హక్కుల దినం ఎందుకు జరపడం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో పోరాటాలతో హెచ్చరించారు.ఈ శిక్షణ తరగతులకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ న్యాయవాది సుభాష్ కొటారి నర్సింలు జిల్లా సహాయ కార్యదర్శులు గణపతి రాజు దాసు జిల్లా కమిటీ సభ్యులు జయకుమార్ జయరాం గంగారం సుధాకర్, నాయకులు దత్తు శ్రీనివాస్ శ్రీకాంత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఆషాడమాసం బోనాలు




మనప్రజాప్రతినిధి//మేడ్చల్మల్కాజ్గిరి :మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి మల్కాజ్గిరి నియోజకవర్గ ఆలయ కమిటీల సభ్యులు ఆషాడమాసం బోనాలకు ప్రత్యేక నిధులు ఇప్పించాలని మల్కాజ్గిరి నియోజకవర్గం డివిజన్ల ప్రజలు వినతి పత్రాలను అందజేశారు. అందుకు గాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మచ్చ బొల్లారం డివిజన్ మధురానగర్ లో ఉన్న శ్రీ వరసిద్ధి మహాగణపతి దేవాలయానికి తన వంతు సహాయంగా రూ.65,000/- నగదు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, జెకె సాయి గౌడ్, శంకర్, శ్రీనివాస్, సురేష్, రమా వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ను కలిసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి శ్రీ కట్ట హైమావతి ఐఏఎస్ గారిని సిద్దిపేట జిల్లా లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పోనమల్ల యాదగిరి, జిల్లా కమిటీ సెక్రటరీపోతుల రాజమల్లు, కమిటీ సభ్యులు గుండాల

# నూతన కలెక్టర్ ను కలిసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:సిద్ధిపేట జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి శ్రీ కట్ట హైమావతి ఐఏఎస్ గారిని సిద్ధిపేట జిల్లా లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పోనమల్ల యాదగిరి, జిల్లా కమిటీ సెక్రటరీపోతుల రాజమల్లు, కమిటీ సభ్యులు గుండాల సాయి బాబా, కేశవరాజ్ ,సంతోష్ , బిక్షపతి, మధు ,రాజేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు వ్యతిరేకంగా చిల్లేపల్లి టోల్గేట్

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి దినపత్రిక )జూన్ 15: స్థానిక వాహనదారులకు ఉచిత ప్రయాణం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టోల్గేట్ యాజమాన్య వైఖరికి నిరసనగా ఈ నెల 16వ తేదీన చిల్లేపల్లి టోల్గేట్ వద్ద జరగనున్న నిరవధిక రాస్తారోకోను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొొదమగుండ్ల నగేష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సరికొొప్పుల నాగేశ్వరరావు, తెలియజేశారు.



**-టోల్గేట్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిరవధిక రాస్తారోకో ను జయప్రదం చేయండి.**

శనివారం నాడు నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన వివిధ రాజకీయ పక్షాల మరియు ప్రజా సంఘాల సమావేశం లో పలువురు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అనేక చోట్ల టోల్గేట్ పరిధిలోని 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణం కల్పించాల్సి ఉండగా నేటి యాజమాన్యం అందుకు విరుద్ధంగా ప్రవర్తించడాన్ని వారు తప్పుపట్టారు. టోల్గేట్ చుట్టూ 20 కి.. పరిధిలోకి వాహనదారులందరూ సోమవారం ఉదయం 10 గంటలకు టోల్గేట్ వద్దకు చేరుకోవాలని, యాజమాన్యం వాహనదారుల డిమాండ్స్ అంగీకరించెంతరుకు నిరవధిక రాస్తారోకో చేసేందుకు సిద్ధంగా ఉండాలని అందుకు పోలీసు వారు సంబంధిత అధికారులు సహకరించాలని ప్రజలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న టోల్గేట్ యాజమాన్యం పట్ల పోలీసులు ఉదాసీన వైఖరి అవలంబించవద్దని ఆయన కోరారు సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, యడవల్లి వెంకట కృష్ణ, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ పాల్గొన్నారు

# మెగా లోక్ అదాలత్

జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు 420.2.సైబర్ క్రైం కేసులు 64.3.డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవి యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 1177.ఈ పెట్టి కేసులు 185రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి జూన్ 14 శనివారం రోజున నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి



నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 1846 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కనిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ గారు అభినందించారు. పోలీస్ అధికారులను,కోర్టు కానిస్టేబుల్లను ప్రతి రోజు మానిటరింగ్ చేస్తూ కేసుల పరిష్కరంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య గారిని, కోర్ట్ మానిటరింగ్ ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, రవీంద్రనాయుడు లను ప్రత్యేకంగా అభినందించారు.

**-జాతీయ మెగా లోక్ అదాలత్ లో 1846 కేసుల పరిష్కారంలి**
**-కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ అధికారులను,సిబ్బంది**
**-అభినందించిన జిల్లా ఎస్పీ**

# బిసిడి నుంచి బీసీ ఏలోకి మార్చాలి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:తెలంగాణ ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యువత అధ్యక్షులు పడిగే ప్రశాంత్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముదిరాజ్ ఈ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నారని పలుమార్లు చెప్పినప్పటికీ ముదిరాజులకున్నటువంటి శాశ్వతమైన డిమాండ్ బి సి డి నుంచి బీసీఏలోకి మార్చకుండా కాలయాపన చేస్తా ఉంది. కాబట్టి ముదిరాజుల సంతోషంగా లేరు రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అది నీలం మధు ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చెయ్యాలి. బీసీ-ఏ సాధించాలి. ముదిరాజ్ యువత కోరుకుంటుంది.ముదిరాజ్ జాతికి గుర్తించి ఒక మినిస్టర్ పదవి ఇస్తే,ముదిరాజులంతా మినిస్టర్ కలవకుండా నీలం మధు ముదిరాజ్ కలుస్తున్నారు. అంటే ఈ రాష్ట్రంలో ముదిరాజులకు మినిస్టర్ పదవి వచ్చినా సంతోషంగా లేరు కానీ ఈ రాష్ట్రం కోసం ఈ రాష్ట్రంలో ఉన్న ముదిరాజుల పక్షాన ఉన్నటువంటి నాయకుడు నీల మధు ముదిరాజ్.ముదిరాజు జాతి కోసం పోరాటం చేసిన నాయకుల వైపే ముదిరాజ్ జాతి ఉంటుంది. మంత్రి పదులవైపు కాదు అని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యువత అధ్యక్షులు పడిగే ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు. ఈ రాష్ట్రంలో నీలం మధు ముదిరాజ్,మా వాటా మాకు కావాలిఅని, గత ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా



జంగు సైరాన్ మోగించాడు.కాబట్టే అన్ని పార్టీ లు ముదిరాజ్ లకు ఎమ్మెల్యే టికెట్లు,ముదిరాజ్ కార్పొరేషన్,ఒక మినిస్టర్ పదవి ఇచ్చి ప్రభుత్వం గౌరవిస్తుంది.నిస్వార్థ సేవకుడు జాతి కోసం సర్వస్వం కోల్పోయి.జాతి గౌరవాన్ని పెంచి ఆత్మ గౌరవం తో పోరాటం చేసిన నీలం మధు ముదిరాజ్ వైపు ముదిరాజ్ సమాజం ఉంటుందని తెలిపారు. కాబట్టే తెలంగాణలో చిన్న ముదిరాజ్ బిడ్డ నుంచి వృద్ధుల దాకా నీలం మధు ముదిరాజ్ అంటే ప్రేమ మా బిడ్డ మా నాయకుడు అని గౌరవించుకుంటారు.కష్టానికి భయపడకండి సుఖానికి అలవాటు పడితే బానిసలుగా మిగిలిపోతారు.పోరాట యోధులు నీలో మధు ముదిరాజ్ వెంబడి నడుద్దాం బీసీ- ఏ సాధించుకుందాం అని అన్నారు.

# మతోన్మాదం వల్ల ప్రాథమిక హక్కులకు రక్షణ

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 14: మను ధర్మాన్ని రక్షించేందుకే బీజేపీ పాలనలో కాషాయ సంఘ పరివారం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తోందని విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ రమేష్ పట్నాయక్ అన్నారు. శనివారం సత్తుపల్లి కళాభారతిలో బత్తుల వెంకటేశ్వరరావు జీవన రేఖలు పుస్తకావిష్కరణ జరిగింది.



అనంతరం బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు కొొండపల్లి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మతోన్మాదం - మను ధర్మం అంశం పై రమేష్ పట్నాయక్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ వర్ణ ధర్మం వలన భారతదేశంలో నిచ్చెనమెట్ల సమాజం ఆర్భవించిందన్నారు. మనుధర్మం- మతోన్మాదం జోడెడ్ల లాంటివని,వీటి వల్ల మత,కుల,భాషా, ప్రాంతీయ,లింగ ఆధిపత్యాలు పెరుగుతాయన్నారు. ఇవన్నీ విడదీయలేని ఒకే చెట్టు కొొమ్మలాంటివన్నారు.మతోన్మాదం వల్ల స్వాతంత్రోద్యమ పోరాట ఫలితంగా రాజ్యాంగంలో సాధించుకున్న ప్రాథమిక హక్కులపై దాడి జరుగుతుందన్నారు. కార్మికులు, రైతులు, ఉద్యోగులు,ఇతర అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు.మధ్యయుగాల్లో కూడా అన్ని మతాల ప్రజలు సామరస్యంగా కలిసిమెలిసి జీవించారని గుర్తు చేశారు.ఆనాడు మత ఘర్షణలు జరగలేదన్నారు. రాజ్య విస్తరణ కోసమే ఆనాడు యుద్ధాలు జరిగాయి తప్ప మతవ్యాప్తి కోసం జరగలేదన్నారు. భక్తి ఉద్యమం కూడా వ్యాప్తి చెందిందన్నారు.బత్తుల స్ఫూర్తితో ఉద్యమించాలి : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమ పోరాట స్ఫూర్తితో దోపిడీ పీడనలేని సమాజం కోసం బత్తుల వెంకటేశ్వరరావు తమ జీవితాన్ని త్యాగం చేశారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి నరసయ్య, ( సీపీఐ ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. 1969 లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో బత్తుల వెంకటేశ్వరరావును ఆనాటి పాలకులు పొట్టన పెట్టుకున్నారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేడు యువత పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత శివలింగం, బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు కూకలకుంట రవి, రారా కృష్ణారావు, వరదాచారి, ఎ.లింగారావు, బురహాన్, చిట్టి సత్యనారాయణ, కొొత్తా శ్రీను,పిల్లి మల్లికార్జున్ , కాటినేని శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎ. వెంకటరెడ్డి, అమర్లపూడి శరత్ , మాస్ లైన్ నాయకులు గంటా శ్రీనివాసరావు, గోకినేపల్లి లలిత, బీరెల్లి లాజర్,తాటి రాజు ,బత్తుల వెంకటేశ్వరరావు, ట్రస్ట్ లైబ్రేరియన్ యనమాల కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్యక్రమం

మనప్రజాప్రతినిధి//హుజూర్నగర్:పారిశుద్ధ్యం పరిశుభ్రత 100 రోజుల కార్యక్రమం లో నీ విజయవంతంగా నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారుల కి అభినందనలు..... మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో హుజూర్నగర్ మున్సిపాలిటీలో అన్ని విభాగాలు సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి పారిశుద్ధ కార్యక్రమం హుజూర్ నగర్ మున్సిపాలిటీలో అన్ని వార్డులలో వంద రోజులు ప్రజలకి అవగాహన కల్పిస్తూ రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని




పట్టణంలోని అన్ని వార్డులతో పాటుగా లిఈరోజు మూడో వార్డులో ఎన్జీవోస్ కాలనీ, గణేష్ నగర్,చైతన్య కాలనీలలోమురికి కాలువల్ని శుభ్రపరుస్తూ అలాగే క్రిమి కీటకాలు,దోమల నివారణకి పిచ్చి చెట్లు తొలగించి ఫాగింగ్ చేపిస్తున్నటువంటి అధికారులకి అభినందనలు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సాయంత్రం ఇన్స్పెక్టర్ అశోక్ వార్డ్ ఆఫీసర్ అశోక్ గారు, జవాన్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.